సాక్షి
శ్రీకాకుళం
మంగళవారం । 21 । మార్చి । 2023



అక్రమాలకు చెక్

ఉపాధిలో అక్రమాలకు చెక్ పడనుంది. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో మస్టర్లు వేయనున్నారు. - 8లో



ముగిసిన బాడీ బిల్డింగ్..

మిస్టర్ ఆంధ్రా పోటీలు ముగిశాయి. సంతోష్ చాంపియన్‌గా నిలిచాడు. - 8లో

నేటి నుంచి రాగిమాల్ట్ అందజేత



శ్రీకాకుళం న్యూకాలనీ: జగనన్న గోరుముద్దలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నుంచి రాగి మాల్ట్‌ను అందజేయనున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు వారంలో మూడు రోజుల పాటు జగనన్న గోరుముద్ద ద్వారా రాగిమాల్ట్‌ను అందజేయాలని అధికారులు నిర్ణయించారు. మిగిలిన మూడు రోజులు చిక్కీ అందజేయనున్నారు. కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటల నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభంకానుంది.

న్యూస్‌రీల్

అరసవల్లిలో మహా లింగార్చన



లింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు సాందీప్‌శర్మ

అరసవల్లి: అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో ఫాల్గుణ మాసం మాసశివ రాత్రి పర్వదినం సందర్భంగా సోమవారం ఉదయం ఘనంగా మహా లింగార్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో అనివెట్టి మండపంలో శ్రీచక్ర శివ పంచాయతన సహిత మహాలింగార్చన అభిషేక కార్యక్రమాన్ని అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు



శ్రీకాకుళంలోని ఓ పరీక్ష కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా కొనసాగుతున్నాయి. ఈ నెల 18వ తేదీతో లాంగ్వేజ్ పేపర్ల పరీక్షలు ముగిసిన విషయం తెలిసిందే. దీంతో 20వ తేదీ నుంచి గ్రూపు సబ్జెక్టులకు పరీక్షలు మొదలయ్యాయి. సోమవారం సెట్–2 ప్రశ్నపత్రంతో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మ్యాథ్స్–1(ఎ)పేపర్, సివిక్స్ పేపర్–1, బోటనీ పేపర్–1కు పరీక్షలు రాశారు. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్షల్లో భాగంగా మొత్తం 29864 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 28,285 మంది పరీక్ష రాశారు. వివిధ కారణాలతో 1579 మంది గైర్హాజరయ్యారు. ఇక జనరల్ విభాగంలో 27,386 మందికి 1399, ఒకేషనల్ విభాగంలో 2478 మందికి 180 మంది విద్యార్థులు పరీక్షకు దూరంగా ఉన్నారు. ఇంటర్మీడియెట్ విద్య జిల్లా అధికారి కె.ప్రకాశరావు, ఆర్ఐఓ ఎస్.తవిటినాయుడు, డీఈసీ సభ్యులు, హైపవర్ కమిటీ, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు వేరు వేరుగా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎలాంటి మాల్‌ప్రాక్టీసు కేసులు నమోదుకాలేదని జిల్లా ఆర్ఐఓ ఎస్.తవిటినాయుడు స్పష్టం చేశారు.

125 జీడీఎస్ ఖాళీల భర్తీ

శ్రీకాకుళం అర్బన్: తపాలా శాఖలో జిల్లాలో ఖాళీగా ఉన్న 125 గ్రామీణ డాక్ సేవక్ (జీడీస్) పోస్టులను భర్తీ చేయనున్నట్లు తపాలాశాఖ సూపరింటెండెంట్ వి.సత్యనారాయణ తెలిపారు. ఈ జీడీఎస్ పోస్టులకు సంబంధించి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను సోమవారం శ్రీకాకుళంలోని తపాలాశాఖ సూపరింటెండెంట్ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జీడీఎస్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న తర్వాత మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 125 జీడీఎస్‌లు ఖాళీలు ఉన్నాయని, అందులో బీపీఎం(బ్రాంచి పోస్ట్‌మాస్టర్)లు 51, ఏబీపీఎం(అసిస్టెంట్ బ్రాంచి పోస్ట్‌మాస్టర్)లు 74 ఉన్నాయన్నారు. ఈ ఖాళీల భర్తీ కోసం ఎంపికైన అభ్యర్థులకు సంబంధించి సర్టిఫికెట్లను సోమవారం పరిశీలించినట్లు తెలిపారు. ఈ పరిశీలన మంగళవారం కూడా కొనసాగుతుందన్నారు.

మత్స్యకార సంఘాలు అభివృద్ధి చెందాలి

శ్రీకాకుళం అర్బన్: మత్స్యకార సంఘాలకు మూడు రోజులపాటు ఇచ్చిన శిక్షణలో తెలుసుకున్న అంశాలను ఆచరణలో చూపి మత్స్యకార సహకార సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందాలని మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ పీవీ శ్రీనివాస్ ఆకాంక్షించారు. శ్రీకాకుళంలోని ఎన్‌జీవో కార్యాలయంలో లేబర్ కాంట్రాక్ట్, సహకార సంఘాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఆయా సంఘాలు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వం ద్వారా నిధులు, రుణాలు మంజూరు కావాలంటే సంఘాల రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ జిల్లాలో సహకార సంఘాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం శిక్షణలో భాగంగా ఉత్తమ సహకార సంఘంగా మంచి ఫలితా లు సాధిస్తున్న డీసీఎంఎస్‌ను సందర్శించారు. బృందానికి డీసీఎంఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, బిజినెస్ మేనేజర్ లక్ష్మణరావు స్వాగతం పలికి సంఘ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

నృత్య స్వాతీయం!



స్వాతి సోమనాథ్

కూచిపూడి నృత్యకారిణిగా ఆమె ఘన కీర్తిని సంపాదించారు. పదమూడు నృత్య రూపకాలకు ఊపిరి పోసి నటరాజ స్వామికి నాట్య నివేదన చేశారు. నాలుగు దశాబ్దాల నాట్య ప్రస్థానంలో వందలాది ప్రదర్శనలు ఇచ్చి జీవితానికి సార్థకత సంపాదించుకున్నారు. నాట్యకారిణి స్థాయి నుంచి గురువుగా ఎదిగి మెరికల్లాంటి శిష్యులను తయారు చేస్తున్నారు. సంప్రదాయం గురుకులానికి డైరెక్టర్‌గా సత్సంప్రదాయ నాట్య రీతిని ముందు తరానికి అందించే మహాక్రతువులో పాలుపంచుకుంటున్నారు. ఆమె పేరు స్వాతి సోమనాథ్. సిక్కోలు కీర్తి కిరీటంలో మేలుజాతి వజ్రపు తునక.

- కూచిపూడికి కొత్త సొబగులద్దిన స్వాతి సోమనాథ్
- శాస్త్రీయానికి జానపదం జోడించి కొత్త రీతులు
- 40 దేశాల్లో సహస్ర ప్రదర్శనల శిఖామణి
- కళ్లేపల్లి కూచిపూడి గురుకుల గురువుగా సేవలు



కళారత్న అవార్డును అప్పటి సీఎం వైఎస్సార్ చేతుల మీదుగా అందుకుంటున్న స్వాతిసోమనాథ్ (ఫైల్)

శ్రీకాకుళం కల్చరల్: ఆమదాలవలస మండలం దూసి అనే చిన్న గ్రామంలో జన్మించిన స్వాతి సోమనాథ్ ఖండాంతరాల ఖ్యాతిని సంపాదించారు. 1980లో ఆమె నాట్య ప్రస్థానం మొదలైంది. సుమతి కౌసిల్ వద్ద మొదట నాట్యం నేర్చుకున్న స్వాతి కూచిపూడిలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఫిల్, సెంట్రల్ యూనివర్సిటీలో ఎంపీఏ కోర్సులు చేశారు. నలభై ఏళ్ల కాలంలో అమెరికా, సింగపూర్, ఆఫ్రికా, మారిషస్, యూరప్, తదితర 40 దేశాల్లో వెయ్యికిపైగా ప్రదర్శనలు ఇచ్చారు. నృత్యప్రదర్శనల్లో కాసింత సృజనాత్మక జోడించడం స్వాతి సోమనాథ్ ప్రత్యేకత. ఆ ఆసక్తే 13 నృత్య రూపకాలు రూపొందించడానికి దోహదపడింది. పంచభూతాలు, సంగీతం ఆధారంగా 'నిశ్శబ్ద సంగీతం' పేరిట రూపొందించిన నృత్య రూపకం చూసి తీరాల్సిందే. అలాగే విశ్వనాథ వారి కిన్నెరసాని, జయదేవుని అష్టపదులు, ప్రణయ వరూధిని వంటి బ్యాలేలు చూసిన వారు మర్చిపోలేరు. సెన్సార్ బోర్డు మెంబర్‌గా 15 ఏళ్లు పనిచేసిన స్వాతి.. నంది జ్యూరీ అవార్డు కమిటీలో కూడా నాలుగు సార్లు సభ్యులుగా ఉన్నారు. వాసవీ డ్యాన్సు మ్యూజిక్ ప్రిన్సిపాల్‌గా రెండేళ్లు సేవలందించారు. వందలాది ప్రదర్శనలతో ప్రేక్షకుల మనసులో చెరగని స్థానం సంపాదించుకున్నారు. 100 సోలో నృత్యాలు, థిల్లానాలు, స్వరజతులకు జీవం పోశారు. వందలాది అవార్డులు అందుకున్న ఆమె గుంటూరుకు చెందిన కళాదర్బార్ వారు అందిస్తున్న ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు.



గురువుగా..

నాట్యకారిణిగా ఎనలేని కీర్తిని సంపాదించిన స్వాతి సోమనాథ్ గురువుగా కూడా అదే స్థాయి పేరును ఆర్జించారు. 2015లో శ్రీకాకుళం సమీపంలోని కళ్లేపల్లిలో సంప్రదాయం కూచిపూడి గురుకులాన్ని ఏర్పాటు చేసిన అప్పటి కలెక్టర్ పి.లక్ష్మీనరసింహం.. ఆ గురుకులం బాధ్యతను స్వాతి సోమనాథ్‌కు అప్పగించారు. కళ్లేపల్లిలో సుమారు 12 ఎకరాల స్థలంలో ప్రశాంత వాతావరణంలో 2015 ఆగస్టులో దీన్ని ప్రారంభించారు. 2019లో సొంత భవనం ఏర్పాటు చేసుకున్నారు. దీనికి ఎస్వీ యూనివర్సిటీ, తిరుపతివారి గుర్తింపు లభించింది. కాయల శివకుమార్ నాట్య గురువుగా ఉంటూ రెండేళ్లు క్లాసులు తీసుకున్నారు. ఆయన చనిపోయిన తర్వాత ప్రస్తుతం లీలాకృష్ణ, కసిరెడ్డి యామిని, బలరాం, లోకేశ్వరి నిర్వహిస్తున్నారు. ఈ గురుకులాన్ని విజయవంతంగా నడిపించడంలో స్వాతి సోమనాథ్ విజయవంతమయ్యారు.థియరీ, నాట్యం చెప్పి వదిలేయకుండా.. 4 ఏళ్ల సర్టిఫికెట్ కోర్సు, రెండేళ్ల డిప్లమా కోర్సులు చెబుతున్నారు. వీటిని డిజిటలైజ్ చేయడం మరో విశేషం. దీని వల్ల అన్ని జనరేషన్ల విద్యార్థులకు సులువుగా అర్థమవుతుంది. తన గురువులు భాగవతులు రామకోటయ్య, సుమతి కౌశల్, నటరా జ రామకృష్ణ, రాధేశ్యామ్, పసుమర్తి రామలింగ శాస్త్రి, సేతురామ్‌లవద్ద తాను నేర్చుకున్న విద్యమొత్తాన్ని ఇక్కడ కోర్సుల్లో ఆమె నేర్పిస్తున్నారు.

ఎంతో కృషి చేస్తున్నాను..

గురుకులం డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి జాతీయ స్థాయికి చేర్చడానికి ఎంతో కృషి చేస్తున్నాను. ఇక్కడ నాట్యం నేర్చుకున్న చిన్నారులు కూచిపూడిలో నిష్ణాతులుగా తయారవుతున్నారు. నేడు కూచిపూడి పేరుతో జానపద నృత్యాన్ని కూడా మిక్స్ చేసి ప్రదర్శనలు ఇస్తున్నారు. కూచిపూడికి ఒక సంప్రదాయం ఉందని నేర్పేదే సంప్రదాయ గురుకులం.

– స్వాతి సోమనాథ్, సంప్రదాయం కళా గురుకులం డైరెక్టర్

సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు అవసరం



మాట్లాడుతున్న జీఎస్ఐ విశ్రాంత డైరెక్టర్ రవికుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఇంజినీరింగ్ విద్యార్థులకు తాము చదువుతున్న బ్రాంచ్‌కు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉండాలని హైదరాబాద్‌కు చెందిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా విశ్రాంత డైరెక్టర్ ఉండవల్లి రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ)లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రోమాటికా అనే ఏడు రోజుల ఆధునిక సర్వేపద్ధతులు–సాంకేతిక నైపుణ్యాలు వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహజ వనరులు కాపాడుతూ సర్వే నిర్వహించిన స్థలాల్లో నిర్మాణాలు జరగాలని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్‌లో విదేశాల్లో అనేక మార్పులు వస్తున్నాయని, అంత కంటే మెరుగ్గా మనం ఇక్కడ సర్వే నిర్వహించి, అనువైన స్థలాల్లో అవసరం బట్టి నిర్మాణాలు చేయాలన్నారు. క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రగతి నూతన ఆవిష్కరణలు, సాంకేతిక ప్రగతి, మార్పులకు అనువైన నిర్మాణాలపై ఆధార పడుతుందని అన్నారు. అంతర్జాతీయంగా జియోలాజికల్ సర్వేలో వస్తున్న మార్పులు గమనించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పురాతన సర్వే పద్ధతులు, ఆధునిక సర్వే పద్ధతులపై ప్రాజెక్టు నమూనాలు ప్రదర్శించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి



లాడ్జిలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ రాజేష్

రణస్థలం: పైడిభీమవరం గ్రామంలోని ఒక ప్రైవేటు లాడ్జిలో అహ్మదాబాద్‌కు చెందిన సోలంకి గోవింద్ బాయ్(53) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. జేఆర్ పురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పైడిభీమవరం పారిశ్రామికవాడలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీలో లిఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న గోవింద్ బాయ్ అప్పుడప్పుడూ ఇక్కడకు వస్తుంటారు. ఆ క్రమంలోనే ఈ నెల 10వ తేదీన పైడిభీమవరం వచ్చి ఒక ప్రైవేటు లాడ్జిలో ఉంటూ రెడ్డీస్ ల్యాబ్‌లోని లిఫ్ట్ మెయింటెనెన్స్ పనులు చేస్తున్నారు. ఈ నెల 18వ తేదీన (శనివారం) పరిశ్రమలో పనిచేసి మధ్యాహ్నం లాడ్జి రూమ్‌లోకి వెళ్లిపోయారు. రెండు రోజులుగా అతనికి ఫోన్ చేస్తుంటే కలవడం లేదని పరిశ్రమ ఉద్యోగులు సోమవారం లాడ్జి రిసెప్షన్‌కు ఫోన్ చేసి అడిగారు. లాడ్జి నిర్వాహకులు రూమ్‌కు వెళ్లి చూస్తే లోపల గడియ పెట్టి ఉంది. పక్కన కిటికీలో నుంచి చూస్తే ఆయన చనిపోయి కనిపించారు. దీంతో వెంటనే వారు జేఆర్‌పురం పోలీసులకు సమాచారం అందించారు.

ఎస్‌ఐ రాజేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించగా మొబైల్ చార్జింగ్‌లో ఉందని, శనివారం ఉరుములు, మెరుపులకు మొబైల్ చార్జింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి షాక్‌తో చనిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. చనిపోయి రెండు రోజులు కావడంతో మృతదేహం నుంచి దుర్వాసన వస్తోంది. దీనిపై జేఆర్ పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పంచనామా కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి



సమావేశంలో మాటాడుతున్న శ్యామ్‌ప్రసాద్

శ్రీకాకుళం కల్చరల్: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని, అందుకోసం మన సంఘం కృషి చేయాలని రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతా కల్యాణ్ అనురాగ నిలయంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవహక్కుల కోసం ఆచరించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. మానవ హక్కుల కౌన్సిల్ కోశాధికారి మాధవి, గౌరవాధ్యక్షుడు బలివాడ మల్లేశ్వరరావు సమాజంలో ఉన్న విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో మానవ హక్కుల గురించి సభ్యులకు వివరించారు. శ్రీకాకుళం, పలాస ప్రాంతాల సభ్యుల నుంచి కమిటీలను ఎంపికచేసి నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షతన పి.వైకుంఠరావు, బి.మల్లేశ్వరరావు, కల్లేపల్లి సోమసుందరం, సభ్యులు పీవీఎస్ ప్రసాదరావు, సోమేషన్, ప్రకాశరావు, న రసింహమూర్తి, చిన్మయరావు, సంతోష్‌లను ఎన్నుకున్నారు. పలాస ప్రాంతానికి ఎం.నాగేంద్ర అధ్యక్షతన జగ్గారావు, సురేష్, రమణలను ఎన్నుకున్నారు.



వడగళ్ల వాన



కొత్తూరు మండలంలోని కర్లెమ్మ, మహసింగి, పారాపురంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం వడగళ్ల వాన కురిసింది. వడగళ్లతో రోడ్లన్నీ నిండిపోయాయి. చాలా కాలం తర్వాత ఇక్కడ వడగళ్ల వాన కురవడంతో పిల్లలు స్థానికులు ఆసక్తిగా గమనించారు. ఈ వానతో మామిడి, నువ్వు, జీడిమామిడి పంటలు దెబ్బ తిన్నాయి.

– కొత్తూరు

గుప్పెడు బియ్యం.. కొండంత సాయం



గుప్పెడు సహాయం కొండంత అండ అని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లాలో పలాస, ఇచ్ఛాపురం, ఆమదాలవలస, శ్రీకాకుళం మున్సిపాలిటీ పరిధిలో గుప్పెడు బియ్యం కార్యక్రమం కార్యక్రమాన్ని జేసీ ఎం.నవీన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. జిల్లాలో మెప్మా పట్టణ స్వయం సహాయక సంఘం సభ్యులు ప్రతి నెలా గుప్పెడు బియ్యం పోగు చేసి జిల్లాలో ఉన్న పేదలకు, అనాథ శరణాలయాలకు, నిరాశ్రయ గృహాలకు అందజేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 4 మున్సిపాలిటీల్లో ఉగాది నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుండడం సంతోషంగా ఉందన్నారు.

–శ్రీకాకుళం పాతబస్టాండ్

స్పందనకు 170 వినతులు



స్పందనలో వచ్చిన సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని సూచించారు. సమస్యల పరిష్కారంపై ప్రతిరోజు అరగంట సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో 170 మంది అర్జీదారులు తమ సమస్యలపై విన్నపాలు చేశారు.

– శ్రీకాకుళం పాతబస్టాండ్

ఎస్పీ స్పందనకు 37 అర్జీలు



జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 37 అర్జీలు అందాయి. ఫిర్యాదుదారులు నేరుగా ఎస్పీ జీఆర్ రాధికను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ త్వరితంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వరరావు ఉన్నారు.

– శ్రీకాకుళం క్రైమ్

పిచ్చుక.. ప్రయత్నం మెచ్చగా!



పిచ్చుకలను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.వైకుంఠరావు అన్నారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థులు పిచ్చుక ఆకారంలో కూర్చుని ఆకట్టుకున్నారు. –పలాస

కాంట్రాక్టు అధ్యాపకుల పోస్టులకు ఇంటర్వ్యూలు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజ్‌లో కాంట్రాక్టు అధ్యాపకుల పోస్టుల నియామకానికి సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూలు ముగిశాయి. నోటిఫికేషన్ మేరకు సీఎస్ఈ, ఈసీఈ, సివిల్, మెకానికల్, ట్రిపుల్ఈ బ్రాంచ్‌లో సబ్జెక్టు కాంట్రాక్టు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 21 మంది హాజరయ్యారు. ఆంధ్రావిశ్వవిద్యాలయం నుంచి వచ్చిన ప్రొఫెసర్లు పర్యవేక్షణలో అభ్యర్థులకు డెమో నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియను రిజిస్ట్రార్, ఇంజినీరింగ్ కాలేజ్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ సీహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షించారు. అర్హత, డెమో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు ఆయన చెప్పారు.

గోపద్బాంధవులు!

మురుగు కాలువలో పడిపోయి బయటకు రాలేక అవస్థ పడుతున్న చూడి ఆవును ఫైర్ సిబ్బంది రక్షించారు. శ్రీకాకుళంలోని మాధవ్ మోటార్స్ కూడలి వద్ద ఓ చూడి ఆవు సోమవారం రెండుమీటర్ల లోతు ఉన్న మురుగు కాలువలో పడిపోయింది. బయటకు రాలేక అవస్థ పడుతుండడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. శ్రీకాకుళం అగ్నిమాపక సహాయ అధికారి వరప్రసాదరావు ఆధ్వర్యంలో అక్కడికి చేరుకున్న సిబ్బంది తాళ్లు, కర్రల సహాయంతో గోమాతను బయటకుతీశారు. – శ్రీకాకుళం క్రైమ్



గోమాతను తాళ్లు కర్రల సాయంతో తీస్తున్న దృశ్యం



బయటకు తీసి తాళ్లు విప్పుతూ..



ఆవును బయటకు వదులుతూ..

క్లుప్తంగా

జీతాల చెల్లింపునకు సహకరించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్‌: జీతాల్లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీఎస్సీ–2002 హిందీ భాషా పండితులకు జీతాల చెల్లింపు ప్రక్రియలో సహకరించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షుడు పిసిని వసంతరావు, సహాధ్యక్షుడు కుప్పన్నగారి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు జిల్లా ఖజానాశాఖాధికారి సి.హెచ్‌.రవికుమార్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న జీతాల సమస్యకు పరిష్కారంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల ప్రతిని అందించారు.

రెవెన్యూ ఉద్యోగుల నిరసన



నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

శ్రీకాకుళం పాతబస్టాండ్‌: సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాల్లో భాగంగా రెవెన్యూ ఉద్యోగులు సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బాడ్జీలు పెట్టుకొని అన్ని తహసీల్దార్‌ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మట్లాడుతూ.. మంగళవారం నుంచి వచ్చేనెల నాలుగో తేదీ వరకు జిల్లాలోని అన్ని కార్యాలయాల్లోని ఉద్యోగులు వర్క్‌ టు రూల్‌ ప్రకారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే కార్యాలయంలో విధులు నిర్వహిస్తామన్నారు. సమయపాలన కచ్చితంగా పాటిస్తూ మన ఐక్యతను చాటిచెప్పాలని కోరారు. అమరావతి జేఏసీ చైర్మన్‌ కె.శ్రీరాములు మాట్లాడారు.

ఉద్యోగులకు సహకరించాలి

మంగళవారం నుంచి వర్క్‌ టు రూల్‌ చేపట్టనున్న నేపథ్యంలో ఉద్యోగులకు సహకరించాలని సంఘ నాయకులు జిల్లా కలెక్టర్‌ శ్రీకేష్‌ బి. లాఠకర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉద్యోగ సంఘ నాయకులు కె.శ్రీరాములు, సోనీ కిరణ్‌, రెడ్డి తదితరులు ఉన్నారు.

బంగారం చోరీపై ఫిర్యాదు

శ్రీకాకుళం క్రైమ్‌: ఏఎస్‌ఎన్‌ కాలనీలో తులంన్నర బంగారు కాసులు చోరీకి గురైనట్టు ఫిర్యాదు అందిందని రెండో పట్టణ పోలీస్‌ స్టేషన్‌ సీఐ పి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. సోషల్‌ వెల్ఫేర్‌ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తూ.. ఏఎస్‌ఎన్‌ కాలనీలో నివాసముంటున్న ప్రగాఢ అశోక్‌కుమార్‌ కుటుంబంతో కలిసి ఈ నెల 16న తిరుపతి వెళ్లారు. తిరిగి ఆదివారం ఇంటికి వచ్చి చూసే సరికి మెయిన్‌ డోర్‌, గ్రిల్స్‌కు వేసిన తాళాలు తీసి ఉండడంతో ఆందోళన చెందారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువాలో ఉంచిన బంగారం కాసులు పోయినట్టు గుర్తించి తమకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఎస్‌ఐ వెంకటేష్‌, క్లూస్‌ టీం, డాగ్‌ స్క్వాడ్‌ ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తులో భాగంగా పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.

‘ఉపాధి’లో

అక్రమాలకు చెక్‌!



ఎన్‌ఎంఎంఎస్‌ విధానంలో మస్తర్‌ వేస్తున్న ఉపాధి సిబ్బంది

- ఎన్‌ఎంఎంఎస్‌ యాప్‌లో మస్తర్‌ నమోదు
- జనవరి నుంచి పటిష్టంగా అమలు

ఎచ్చెర్ల: ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు, స్థానిక టీడీపీ నాయకుల కనుసన్నల్లోనే పనులు జరిగేవి. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులకు.. వాస్తవంగా లబ్ధి పొందే వేతనదారులకు పొంతన ఉండేది కాదన్న ఆరోపణలు వెల్లువెత్తేవి. పనుల్లోకి రాకున్నా తమ అనుయాయుల పేరిట మస్తర్‌ వేసి ఉపాధి నిధులు దోచేసేవారనే ఆరోపణలు ఎక్కువగా వచ్చేయి. అలాంటి వాటికి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చెక్‌ పడింది. సాధ్యమైనంత ఎక్కువ మంది ఈ పథకం లబ్ధి పొందాలనే ఉద్దేశంతో నేషనల్‌ మొబైల్‌ మానిటరింగ్‌ సిస్టమ్‌ (ఎన్‌ఎంఎంఎస్‌) యాప్‌లో ఆన్‌లైన్‌ హాజరు విధానాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒకప్పుడు అక్రమాలు ఎక్కువగా జరిగేవి. పనులకు హాజరుకాకున్నా మస్తక్‌ (హాజరు) వేసి నిధులను నొక్కేసేవారు. సామాజిక తనిఖీల్లో ఇలాంటి ఎన్నో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వేతనదారుల మస్తర్‌ నమోదులో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఎన్‌ఎంఎంఎస్‌ను అమలు చేస్తోంది.

జనవరి నుంచి అమలు

ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి ఎన్‌ఎంఎంఎస్‌ విధానాన్ని అమలు చేస్తున్నారు. 2006లో ఈ పథకం ప్రారంభం కాగా వేతనదారుల మస్తర్‌ నమోదులో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రారంభంలో మ్యాన్యువల్‌గా మస్తర్‌ వేసేవారు. అనంతరం 2021 జనవరి ఒకటో తేదీ వరకు ఎన్‌ఎంఎంఎస్‌ పోర్టల్‌లో ఫీడ్‌ చేయడం ద్వారా హాజరు వేసేవారు. 20 మంది కంటే ఎక్కువ వేతనదారులు ఉంటేనే ఈ విధానం అమలయ్యేది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి ఎన్‌ఎంఎంఎస్‌ యాప్‌ ద్వారా ఆన్‌లైన్‌ విధానంలో పనిచేసే చోటే హాజరు నమోదు చేస్తున్నారు. దీంతో వేతనదారుల వాస్తవ హాజరుపై స్పష్టత వచ్చింది.

రెండు పూటలా..

గతంలో ఎన్‌ఎంఎంఎస్‌ ద్వారా 20 మంది కంటే ఎక్కువ మంది పనులకు హాజరైతేనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి వీలు పడేది. అంతకు సంఖ్య తగ్గితే ఎన్‌ఎంఎంఎస్‌ ద్వారా హాజరు ఉండేది. ప్రస్తుతం ఎన్‌ఎంఎంఎస్‌ ద్వారా సంఖ్యతో పని లేకుండా కేవలం ఒకే కూలీ ఉన్నా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందే. ఒకవేళ ఆన్‌లైన్‌లో అటెండెన్స్‌ నమోదు చేయకపోతే ఎటువంటి పేమెంట్‌ ఉండదు. రెండు సార్లు పని ప్రదేశంలో ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. మస్తర్‌లో పది మంది వేతనదారుల వివరలా ఒకసారి నమోదు చేయాలి. ఒక పనికి 25 మంది హాజరైతే మూడు సార్లు మస్తర్‌ వేస్తారు. మస్తర్‌లో ఎంతమంది హాజరు ఉంటే అంతమంది కనిపించే విధంగా ఫొటో తీయాల్సి ఉంటుంది. ఉదయం ఏడు గంటలకు మస్తర్‌ వేసి ఫొటో అప్‌లోడ్‌ చేసిన నాలుగు గంటల తర్వాత మరోసారి మస్తర్‌ వేసి వేతనదారుల ఫొటో అప్‌లోడ్‌ చేయాలి. మస్తర్‌కు.. ఫొటోలో కనిపించే వేతనదారుల సంఖ్యకు తేడా వస్తే షోకాజ్‌ నోటీసులు జారీ చేస్తారు.

అక్రమాలకు అడ్డుకట్ట

ఉపాధి హామీ పథకం ప్రారంభంలో వేతనదారుల మస్తర్ల విషయంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయి. సోషల్‌ ఆడిట్‌ జరిగినపుడు ప్రతి చోటా హాజరు విషయంలోనే సమస్యలు తలెత్తేది. కొన్నిచోట్ల ఘర్షణ వాతావరణం నెలకొనేది. అంటే ఫీల్డు అసిస్టెంట్లు కొంత మంది కుటుంబ సభ్యులు, వారికి అనుకూలమైన వారు పనులకు రాకపోయినా మస్తరు వేసి అక్రమాలకు పాల్పడిన సంఘటనలు బయటపడ్డాయి. ఇలా బయటపడ్డాక స్వాహా చేసిన సొమ్మును చెల్లించకుండా కాలయాపన చేసేవారు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన నూతన విధానంతో ఇలాంటి అక్రమాలకు చెక్‌ పడింది.

అక్రమాలు తగ్గాయి

ఉపాధి పథకంలో అక్రమాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఎన్‌ఎంఎంఎస్‌ హాజరు విధానం ద్వారానే వేతనదారులకు వేతనాలు అందిస్తున్నాం. బినామీలు, అనర్హులు లబ్ధిపొందే అవకాశం ఎంతమాత్రం లేదు. విస్తృతంగా తనిఖీలు జరిపి పనుల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో ఆప్‌లోడ్‌ చేస్తున్నాం. అయితే ప్రస్తుతమున్న ఆన్‌లైన్‌ హాజరు విధానం నుంచి వ్యక్తిగత పనులకు మినహాయింపు ఉంది.

–శోభారాణి, ఏపీవో, ఉపాధి హామీ పథకం, ఎచ్చెర్ల

టీడీపీవి గాలి మేడలే..

- పీడీఎఫ్‌ సాయంతో గెలిచి గొప్పలు చెప్పుకుంటున్నారు
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌



నరసన్నపేట: పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అప్పుడే ఊహల పల్లకీలో ఊరేగుతూ గాలి మేడలు కట్టేస్తోంది.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు వస్తాయని కలలు కంటోందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు.. అసెంబ్లీ ఎన్నికలకు పొంతన ఉండదని స్పష్టం చేశారు. టీడీపీవి పగటి కలలే అవుతాయన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ పూర్తి ఆధిపత్యం కొనసాగించిందనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు మరిచి పోతున్నారన్నారు. మూడు చోట్ల మాత్రమే జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అతి కష్టంపై ఇతరుల సహాయంతో గెలిచిందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలకు, రానున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు పొంతన ఉండదన్నారు. ప్రజలంతా తమ పార్టీ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. టీడీపీ ముందుగానే పీడీఎఫ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడంతో వారికి విజయం దక్కిందన్నారు. పార్టీ గుర్తుపై ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికల్లో 98 శాతం వైఎస్సార్‌సీపీ విజయం సాధించిన విషయాన్ని టీడీపీ మరిచిపోతుందన్నారు.

అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం ఉండదు

ఎమ్మెల్సీ ఎన్నికలకు, సాధారణ ఎన్నికలకు పొంతన ఉండదని కృష్ణదాస్‌ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు గుర్తులతో జరిగినవి కాదని.. సాధారణ ఎన్నికలు గుర్తులతో జరుగుతాయని చెప్పారు. 2007లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలిచినా 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వాటి ప్రభావం కనపడలేదని గుర్తు చేశారు. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు అన్నివర్గాలు ప్రాతినిధ్యం వహించేవి కాదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఫలితాలు చూసి కుంగిపోవద్దని.. మరింత కష్ట పడి పనిచేయాలని అన్నారు. సాధారణ ఎన్నికలకు చాలా సమయం ఉందన్నారు. ఈలోగా అనేక మార్పులు, చేర్పులు జరుగుతాయన్నారు. టీడీపీవి గాలి మేడలే అనేది 2024 ఎన్నికల తరువాత రుజువవుతోందన్నారు.

70 బస్తాల పీడీఎస్‌ బియ్యం పట్టివేత




అధికారులు పట్టుకున్న బియ్యం బస్తాలు, వ్యాన్‌

సరుబుజ్జిలి: సారవకోట మండలం బుడితి గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 70 బస్తాల పీడీఎస్‌ బియ్యాన్ని సరుబుజ్జిలి జంక్షన్లో సోమవారం పట్టుకున్నామని విజిలెన్స్‌ అధికారులు తెలిపారు. బూర్జ మండలానికి చెందిన వండాన చిన్నంనాయుడు, సవర బిజియో బొలేరో వ్యాన్‌లో బియాన్ని అమ్మకానికి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని స్థానంగా ఉన్న సివిల్‌ సప్లయ్‌ గొడౌన్‌కు, వాహనాన్ని స్థానిక పోలీస్‌ స్టేషన్‌కు అప్పగించినట్లు విజిలెన్స్‌ అధికారులు వెల్లడించారు. దాడుల్లో విజిలెన్స్‌ ఎస్సై ఎస్‌.అశోక్‌ చక్రవర్తి, సీఎస్‌డీటీ డబ్బీరు రామకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్‌ అప్పన్న, కానిస్టేబుళ్లు శేషగిరి, ఈశ్వరరావు, వీఆర్వో ధర్మారావు పాల్గొన్నారు.

భయపెట్టిన పాములు





సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, టెక్కలి మండలం విక్రంపురంలో పాములు జనావాసాల్లోకి వచ్చి భయపెట్టాయి. పురుషోత్తపురంలో స్థానిక రైస్‌ మిల్లు పక్క నుంచి సోమవారం ఉదయం సుమారు పది అడుగుల పసిడికి పాము జనాల్లోకి వచ్చింది. దీంతో కొంతమంది యువకులు ధైర్యం చేసి కర్రలతో కొట్టి చంపారు. అలాగే విక్రంపురంలో ఆదివారం రాత్రి నలుపు, పసుపు చారలతో ఉన్న సుమారు 15 అడుగుల పాము వీధుల్లోకి వచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి పామును చూసి ఉండకపోవడంతో భయాందోళన చెందారు. కొంతమంది కర్రలతో వెంబడించడంతో సమీపంలోని చెరువు వైపు వెళ్లిపోయింది. కాగా ఈ పామును గౌరీబెత్తుగా పిలుస్తారని స్థానికులు తెలిపారు.

– సరుబుజ్జిలి, టెక్కలి రూరల్‌

జాతీయ పోటీల్లో విజేతలుగా నిలవాలి

- జిల్లా ఎస్పీ జి.ఆర్‌.రాధిక
- ఫెన్సింగ్‌ పోటీలకు ఎంపికైన వారికి అభినందనలు



క్రీడాకారిణులను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్‌: పూణేలో జరగనున్న జాతీయ స్థాయి ఫెన్సింగ్‌ పోటీల్లో రాణించి విజేతలుగా తిరిగి రావాలని జిల్లా ఎస్పీ జి.ఆర్‌.రాధిక ఆకాంక్షించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారిణులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని జిల్లా పోలీసు కార్యాలయానికి సోమవారం పిలుపించుకొని ఆల్‌దిబెస్ట్‌ చెప్పారు. అలాగే కాకినాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్‌ ఫెన్సింగ్‌ పోటీల్లో పతకాలు సాధించిన నలుగురు క్రీడాకారిణులను కూడా ఆమె అభినందించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. కోచ్‌ వంశీని ఎస్పీ అభినందించారు.

క్రీడాకారిణుల వివరాలు..

మహారాష్ట్రలోని పూణే వేదికగా ఫెన్సింగ్‌ అసోసియేషన్‌ ఆఫ్‌ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు జరగనున్న సీనియర్‌ విభాగం పోటీలకు జిల్లా నుంచి ఫోయిల్‌ విభాగంలో బడి పూజిత, ఇప్పీ విభాగంలో గురుగుబెల్లి అక్షయ ఎంపికయ్యారు. అలాగే ఫెన్సింగ్‌ అసోసియేషన్‌ ఆఫ్‌ ఆంధ్రప్రదేశ్‌ ఆధ్వర్యంలో కాకినాడ వేదికగా ఈ నెల 10, 11 తేదీల్లో జరిగిన సీనియర్‌ ఇంటర్‌ జిల్లా పురుషులు, మహిళల విభాగంలో నలుగురు క్రీడాకారిణులు సత్తా చట్టారు. వీరిలో ఫోయిల్‌ విభాగంలో బడి పూజిత, ఎం.బ్లెస్సీ, కె.అనిశ్రీ, ఇప్పీ విభాగంలో గురుగుబెల్లి అక్షయలు పతకాలు సాధించారు. కార్యక్రమంలో జిల్లా ఫెన్సింగ్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు వైశ్యరాజు మోహన్‌, ఎం.సుధీర్‌వర్మ, తైక్వాండో అసోసియేషన్‌ రాష్ట్ర కార్యదర్శి తైక్వాండో శ్రీను, స్కూల్‌ గేమ్స్‌ సెక్రటరీ బి.వి.రమణ తదితరులు ఎస్పీని కలిసినవారిలో ఉన్నారు.

టైర్‌ పంక్చరై అదుపుతప్పిన బస్సు

- తప్పిన పెను ప్రమాదం



ప్రమాదానికి గురైన బస్సు

ఎచ్చెర్ల క్యాంపస్‌: జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. 16వ నంబర్‌ జాతీయ రహదారిపై ఫరీదుపేట పంచాయతీ కొయ్యరాళ్లు కూడలి వద్ద ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వస్తున్న బస్సు కొద్ది నిమిషాల్లో కాంప్లెక్స్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే కొయ్యరాళ్లు సమీపంలో బస్సు టైరు పంక్చరైంది. దీంతో ఒక్కసారిగా ఐరన్‌ గ్రిల్స్‌తో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి నిలిచిపోయింది. అయితే ఈ ఘటనలో ప్రయాణికులెవరూ గాయపడలేదు. బస్సు ముందుభాగం నుజ్జునుజ్జు అయింది. ప్రమాద సమాచారాన్ని డ్రైవర్‌ అధికారులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన అధికారులు మరో బస్సును రప్పించి ప్రయాణికులను పంపించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, హైవే సిబ్బంది క్రేన్‌ సహాయంతో బస్సును రోడ్డు పక్కకు తొలిగించారు. ప్రమాద సమయంలో వాహనాలు ఏమీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎచ్చెర్ల పోలీసులు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Walk In-Interview

A reputed organization in Kakinada Requires the Following key position

Senior Marketing Officers

Field Officers & Sales Executives

Candidates with any degree can apply and experienced persons will be only considered

Arrtactive Salary Packages & Incentives will be given

Interested candidates can walk along with original certificates, Xerox copies & Passport size Photos.

INTERVIEW DATE : 24-03-2023 Friday at 10 A.M.

ADDRESS : Blue Earth Hotel, Day & Night Junction, Srikakulam. Contact : 94913 76845

OFFICE OF THE SUPERINTENDENT, GGH, SRIKAKULAM

Rc.No. 178/E1/2023, Dt: 20.03.2023

NOTIFICATION

Applications are invited for the following posts to work in **Kidney Research Centre and Dialysis Unit at Palasa in Srikakulam District** in various categories for a period of one year temporarily on **Outsourcing basis** as mentioned below.

S. No.	Category	No. of posts sanctioned	Roaster points	Remuneration per month	Qualifications
1	Junior Assistant -cum - DEO	4	OC(W)1, SC(W)-1 OC-1, BC-A(W)-1	Rs.18500/-	Graduation in any Discipline from a recognized university
2	Reception-cum-Registration clerk	4	OC(W)-1, SC(W)-1 OC-1, BC-A(W)-1	Rs.18500/-	Graduation in any Discipline from a recognized university
3	OT Assistant	4	OC(W)-1, SC(W)-1 OC-1, BC-A(W)-1	Rs.15000/-	Must have passed 7th class and minimum 5 years of service as a nursing orderly in a hospital
4	Dialysis Technician	10	OC(W)-1, SC(W)-1 OC-2, BC-A(W)-1 VH(W)-1, SC-1, ST(W)-1, EWS-1, BC-B(W)-1	Rs.32670/-	Diploma in Dialysis technician course and registered in APPMB/ APAHCP Council
5	Laboratory Technician	4	OC(W)-1, SC(W)-1 OC-1, BC-A(W)-1	Rs.28000/-	Must possess DMLT or B.Sc (MLT), if intermediate (VOC) with a one year apprenticeship in Govt. Hospitals. Must be registered in APPMB/APAHCP Council
6	C-arm Technician	4	OC(W)-1, SC(W)-1 OC-1, BC-A(W)-1	Rs.32670/-	Must possess a DMIT course from a recognized institution. Must be registered in APPMB / APAHCP Council
7	Social worker/ MSW Gr-II	2	OC(W)-1, SC(W)-1	Rs.21500/-	Must possess BA social work/ BSW/MA social work / MSW of any university incorporated by or under a central act or State act or provincial act or any institution recognized by the University Grants commission or any equivalent qualification
8	Supporting staff General Duty Attendants	22	OC(W)-2, SC(W)-2 OC-5, BC-A(W)-1 VH(W)-1, SC-2, ST(W)-1, EWS-1, BC-B(W)-1, Ex-S/ OC-1, BC-C-1, EWS(W)-1, BC-D(W)-1, BC-E(W)-1, BC-A-1	Rs.15000/-	SSC/10th class or its equivalent from a recognized Board
9	Security Guards/ General Duty Attendants	6	OC(W)-1, SC(W)-1 OC-2, BC-A(W)-1 VH(W)-1	Rs.15000/-	SSC/ 10th Class or its equivalent from a recognized Board.
	TOTAL	60			

The application should be submitted in the O/o Superintendent, GGH, Srikakulam during the working hours i.e. 10.30 AM to 5.00 PM from 21.03.2023 to 31.03.2023.

The other details are available at **www.srikakulam.ap.gov.in**

Sd/- Dr. B.Murali Krishna
Superintendent (I/c.)
GGH, Srikakulam

ముగిసిన బాడీబిల్డింగ్‌ పోటీలు

- మిస్టర్‌ ఆంధ్రా చాంపియన్‌గా సంతోష్‌కుమార్‌



మిస్టర్‌ ఆంధ్రా చాంపియన్‌ టైటిల్‌ను అందుకుంటున్న పడాల సంతోష్‌కుమార్‌

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జిల్లా స్టార్‌ బాడీబిల్డింగ్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల సిల్వర్‌ జూబ్లీ ఆడిటోరియం వేదికగా రెండు రోజులు జరిగిన 25వ మిస్టర్‌ ఆంధ్రా బాడీబిల్డింగ్‌ చాంపియన్‌ షిప్‌ పోటీలు ఆదివారం అర్ధరాత్రితో ముగిశాయి. చాంపియన్‌గా పార్వతీపురం పట్టణానికి చెందిన పడాల సంతోష్‌కుమార్‌ నిలిచాడు. బిలో 55 కేజీలు, 60, 65, 70, 75, 80, 85, 90 కేజీలు, మాస్టర్స్‌ బరువు కేటగిరీల్లో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి అధికసంఖ్యలో క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు.

క్రీడాస్ఫూర్తి ముఖ్యం

ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. బాడీబిల్డింగ్‌ చేయడంతో శారీరక ధారుఢ్యంతో పాటు అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చన్నారు. శ్రీకాకుళంలో వరుసగా తొమ్మిదిసార్లు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి పదోసారి కూడా విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేసిన విజయ్‌కుమార్‌ బృందాన్ని అభినందించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు సుంకరి కృష్ణకుమార్‌ మాట్లాడుతూ.. బాడీబిల్డింగ్‌ క్రీడ ఎంతో ఖర్చుతో కూడుకున్నదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహించడం విజయ్‌కే సాధ్యమైందన్నారు. టీడీపీ నాయకుడు గొండు శంకర్‌ మాట్లాడారు. పోటీలు విజయవంతానికి సహకరించిన వారికి ఆంధ్రప్రదేశ్‌ బాడీబిల్డర్‌ అసోసియేషన్‌ అసోసియేట్‌ సెక్రటరీ వి.విజయ్‌కుమార్‌ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లాకు చెందిన ఇంటర్నేషనల్‌ బాడీబిల్డర్‌ అల్లిబిల్లి సత్యన్నారాయణ, నేషనల్‌ బాడీబిల్డర్‌ బి.సూరిబాబు, ఆంధ్రప్రదేశ్‌ బాడీబిల్డర్స్‌ అసోసియేషన్‌ అసోసియేట్‌ సెక్రటరీ వి.విజయ్‌, జిల్లా అధ్యక్షులు బలగ ప్రసాద్‌లను.. సుంకరి కృష్ణ, గొండు శంకర్‌, గోపాల్‌ ఫిట్‌నెస్‌ జిమ్‌ అధినేత పి.గోపాల్‌ దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అందవరపు సూరిబాబు, మాదారపు వెంకటేష్‌, మాదారపు డేవిడ్‌, మండలి మనోజ్‌కుమార్‌, మజ్జి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

బులియన్‌

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	56,150–00
బంగారం(22సి. 10గ్రా.)	51,800–00
వెండి (కిలో)	71,200–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్‌ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

చికెన్‌

బ్రాయిలర్‌

లైవ్‌	డ్రెస్డ్‌	స్కిన్‌లెస్‌
₹120	₹195	₹ 215

సాక్షి క్లాసిఫైడ్స్‌

PLOT FOR SALE

■ భోగాపురం Airport కి అతి చేరువలో NH-16 కి అతి దగ్గర్లో అతి తక్కువ ధరల్లో Plots (ఇల్లు స్థలాలు) కలవు. గజం ధర రూ.2,999/- మాత్రమే. ఫోన్‌ : 88855 99720 [V. 10326]

LAND FOR SALE

■ For Sale Single bit prime Land of 163 Acres. Clear title. Near Highway. road-front. Excellent environment for living, business and agriculture. Red soil with high iron content. Nawabpet (V),Chityala(M),Jayashankar Bhupal pally (D). Contact: 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26338]

BUSINESS OFFER

■ Capro కంపెనీ ప్రైవేట్‌ అన్ని రకములైన బిజినెస్‌ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను, మంచి జీతం + కమీషన్‌, ✆ 9319814720. [T-1196145]

■ టైలరింగ్‌ వర్క్‌ క్లాత్‌ మెటీరియల్‌ ఇస్తాం. మీ ఇంటివద్దే కుట్టి మాకు ఇవ్వండి. నెల నెల ఆదాయం పొందండి. ఫోన్‌ : 73864 14014, 72878 04086 [V-778242]

SERVICES

■ పర్సనల్‌, బిజినెస్‌,ప్రాపర్టీ, ల్యాండ్స్‌ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్‌ చేసుకొని అతి తక్కువ వడ్డీకి వారం రోజులలో రుణంఇవ్వబడును. ఏజెంట్స్‌ కావలెను. 8598800260, 8901923173. [T-1783]

WANTED

■ 10th, Inter, Diploma (MEC, EEE, ECE). Sal: 10K-18K, Room accommodation free. Interview date: 23, 24, 25. Ph. No. 7680996100, 9110548180 [S- 1156271]

■ విశాఖపట్నంలో ప్రముఖ ఓల్డేజ్‌ హోమ్‌కి, వృద్ధులకు సేవ చేయుటకు 24 గంటలు ఆడ/మగ కావలెను. ఉచిత భోజనం & వసతి ఇవ్వబడును. ఫోన్‌ : 99899 93756 [V. 752]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్‌ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్‌ చేయండి. 9959617233,8008091300 [M-1190655]

■ URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com [N-1226002]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్‌ బాయ్స్‌ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q.5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999 [HA-1124]

■ విశాఖపట్నంలో ప్రముఖ ఇంటర్నెట్‌ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్‌ వర్కర్స్‌ కావలెను. (Male) ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. సంప్రః 8341024265, 9550001328 [G-795419]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌/ఫుల్‌టైం పోస్టల్‌ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతంః 15000+ ఇన్సెంటివ్స్‌. ఫ్రీ బుక్‌లెట్‌ కొరకు 9059509586 [G-795249]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.